WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

11-1-2025



## కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

- 20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన..
- పలు ప్రాంతాలలో పర్యటన..
- విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు
- మారనున్న జిల్లా రూపురేఖలు..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

02






## రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

- రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి
- నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

03

రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కోఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు.



# అలా వైకుంఠపురం.... ఇల సాక్షాత్కారం

## వైభవంగా ఉత్తర ద్వార దర్శనం వేడుక

- బ్రహ్మ ముహూర్తంలో అమృత ఘడియల సమయాన...!
- రామాలయ ఉత్తర ద్వారం ఒక్కసారిగా తెరుచుకుంది..
- సాంబ్రాణి పొగల ఘుమ ఘుమలు.!
- గరుడ వాహనంపై జగదభి రాముడు
- గజ వాహనంపై సీతమ్మ తల్లిసాక్షాత్కారం.!

వివరాలకు మెయిన్లో

భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రం అలా వైకుంఠపురం... ఇల వైకుంఠపురంగా మారింది. భద్రా చలం దివ్య క్షేత్రంలో శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించిన ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం వేడుక అంగరంగ వైభవంగా జరిగింది

భద్రాచలం, మహా




## డిగ్నిఫైడ్ ఇండిపెండెన్స్ ఫౌండేషన్ ఘరానా మోసం

డిగ్నిఫైడ్ ఇండిపెండెన్స్ ఫౌండేషన్ అనే సంస్థ, తమిళనాడు, కేరళ నుండి వచ్చిన నవాబ్ వహీద్ మరియు సురేష్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 5 నెలలుగా ప్రజలను మోసం చేస్తూ, భారీగా నకిలీ గ్రాంట్ పథకాన్ని చేపట్టింది. ఈ సంస్థ మొదటిగా “ఫ్రీ ఎంప్లాయ్ మెంట్” ఇచ్చేందుకు హామీ ఇచ్చి, ప్రతీ పంచాయితీకి ఒక పాలిసీ కోఆర్డినేటర్‌గా నియమించి, ప్రతి నెల రూ.55,000/- గ్రాంట్ ఇవ్వడం, 15 సంవత్సరాల పాటు ఈ గ్రాంట్ ఇచ్చేందుకు అంగీకరించడం, అలాగే అపాయింట్ మెంట్ లెటర్, ఐ.డి. కార్డు, 15 సంవత్సరాల అగ్రిమెంట్, ట్యాబ్ వంటి సదుపాయాలు అందించడంతో ప్రజలను విశ్వసిం పజేసింది

05

FOLLOW: @ANNTELUGU
11-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు

# కేంద్ర బృందం రాక

**కొత్తగూడెం, మహా:** కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ గౌరవ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు



అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

### విమానాశ్రయంతో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతా యన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యప రంగా, పర్యాటకప రంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

### సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు

విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహదా రులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేం దుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

### 20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...

**మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.**

## విద్యతోనే విజ్ఞానం

### క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరాలి: తులసి సీడ్స్ జిఎం



**చర్ల, మహా :** విద్యతోనే విజ్ఞానమని... చదువు, సంస్కారమే విద్యార్థులకు శ్రీరామరక్ష అని గుంటూరు తులసీ సీడ్స్ జనరల్ మేనేజర్ జవ్వాది కోదండ రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన తల్లిదండ్రులు జవ్వాది నారాయణమూర్తి - జయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు పాదరక్షలు, 50 కేజీల బియ్యం తో పాటు భోజన ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ చదువుతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని.... ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదివి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతో ఆకట్టుకున్నదన్నారు. కార్యక్రమంలో వనవాసీ కల్యాణ పరిషత్ దక్షణ మద్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ, వనవాసీ మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జవ్వాది కుటుంబ సభ్యులు జవ్వాది రవిచంద్రకుమార్, జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది శ్రీనివాసరావు, జవ్వాది కుబేర శ్రీకాంత్, జవ్వాది ప్రశాంత్, కోరి గణేష్, జవ్వాది పూర్ణిమ, జవ్వాది త్రైతీక్య, పగడాల గీతాంజలి, జవ్వాది స్నేహ శ్రీ, నిలయ కమిటీ సభ్యులు తాటి పాపారావు, గొంది శోభన్‌బాబు, గోగికార్ రాంలక్ష్మణ్, పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి మరియు గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



**ఖమ్మం జనవరి 10, మహా:** రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## విశ్వవ్యాప్తంగా గిరిజన ఆచార వ్యవహారాలను తెలిపేందుకు ప్రత్యేక చర్యలు

**భద్రాచలం, జనవరి 10, (మహా) :** అంతరించిపోతున్న గిరిజన ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు పాతకాలపు ఆదివాసి కట్టడాలను విశ్వవ్యాప్తంగా తెలియపరిచేందుకు గిరిజన గ్రామాలలో సందర్శించి గిరిజనులకు అవగాహన కల్పించడానికి రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం, స్టూడియో పంచతంత్ర బృందాలు పర్యటిస్తున్నాయని రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సందర్శించి మ్యూజియంలోని కోయ కళాఖండాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతకాలపు



కల్చర్ కు సంబంధించిన కళాఖండాలను ఎగ్జిబిషన్ రూపంలో పర్యాటకులకు చూపడమే కాకుండా వాటిని విక్రయించి, వాటి ద్వారా ఉపాధి పొందాలని అన్నారు. ఈ బృందం యొక్క సభ్యుల పర్యటన ముఖ్య ఉద్దేశం గ్రామాలలో పాతకాలపు రాజుల కాలం నాటి కట్టడాలు, దిగుడు బావులు, మెట్ల బావులలోని నీరు వాడకం లేకపోవడం వలన అవి పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి పాడుబడ్డ బావులుగా వదిలేస్తున్నారని, వాటిలోని చెత్తను తీసి ఆ నీరుని ఏ విధంగా ఉపయోగించుకోవాలో గ్రామస్తులకు పూర్తిస్థాయిలో తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 600 బావులు వరకు మంచినీటి బావులుగా మార్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా తేవడం జరిగిందని అన్నారు. పర్యాటకానికి అనువుగా ఉన్న మన జిల్లాలో గ్రామాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్ సూచనలు మేరకు ఇక్కడ ఉన్న పర్యాటక స్థలాలను గుర్తించామన్నారు.

## కన్నుల పండుగగా వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

**ఖమ్మంరూరల్, జనవరి 10 , మహా:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. పండితుల మంత్రోత్సవాల నడుమ స్వామి వారి అభిషేక అనంతరం తెల్లవారుజామున నాలుగు గంటలకు దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయ నిర్వహణ కమిటీ వారు జంటలుగా కూర్చుని ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి,కార్యదర్శి గణపరపు వీరయ్య, ఉపాధ్యక్షులు మామిడి శంకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి వెన్నం భాస్కరరావు, కోశాధికారి గణపారపు నాగేశ్వరరావు, సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, చెరుకుపల్లి పాల్గొన్నారు.



# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**సత్తుపల్లి, జనవరి 10: మహా:** రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు.బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సొసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు. రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### పంట బీమా కల్పిస్తాం...

రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు.

# ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, జనవరి 10, మహా:** ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హెచ్ . కోక్యా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# విశేషాలంకరణతో శ్రీ భక్తాంజనేయ



**ఖమ్మం సిటి, జనవరి 10, మహా:** ఖమ్మం ప్రభాత్ టాకీస్ రోడ్డు రామాలయం ఎదురుగా గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ముక్కోటిఏకాదశి పురస్కరించుకొని స్వామి వారికి విశేషాలంకరణ , ప్రసాద వితరణ కార్యక్రమములు జరిగాయి . భక్తులందరూ విశేషంగా వచ్చి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ భక్తాంజనేయ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు . ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ గట్టు హరీష్ శర్మ , ఝాన్సీ రాణి , రాజ్యలక్ష్మి , పంతంగి అశోక్ కుమార్ , వసంత్ కుమార్ , అనిల్ కుమార్ మరియు భక్త బృందం ప్రసాద వితరణ ధాతలు పాల్గొన్నారు.



# శ్రీ రంగనాథుడు ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం సిటి, జనవరి 10, మహా:** ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో శు క్రవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు , తిరుప్పావై సేవాకాలం , అండాళ్ పల్లకి సేవ అనంతరం శ్రీ రంగనాథుని ఉత్తర దర్శనం అత్యంత వైభవంగా జరిగినది . అర్చకులు వేదమంత్రాలతో మరియు వికాస తరంగణి సభ్యులు , మహిళా భక్తులు వైకుంఠ గద్యము గానము చెయ్యగా శ్రీరంగనాథుడు శేషశయన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు . తిరుప్పావై పాశుర అర్థాన్ని ఆలయ అనువంశిక అర్చకులు బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు భక్తులకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , ఆచార్య సందీప్ , భక్తమండలి చైర్మన్ జూలకంటి సతీష్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి - ఉపేందర్ దంపతులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## జమలాపురానికి భారీగా తరలివచ్చిన భక్తులు



**ఎర్రుపాలెం, జనవరి 10, మహా:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు జమలాపురం క్షేత్రమునకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినారు భక్తులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను దేవస్థానం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాత:కాలం నాలుగు గంటల నుండి స్వామివారి నిత్యార్చనలు జరిపిన అనంతరం 05-30 గంటల నుండి ఉత్తర ద్వారం నుండి భక్తులకుస్వామి వారి దర్శనమిచ్చుట జరిగింది. శుక్రవారం సుమారు 10,000 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని అంచనా విచ్చేసిన భక్తుల అందరికీ ఉచిత ప్రసాద వితరణన చేయడం జరిగినది. ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా దాత జమలాపురం గ్రామమునకు చెందిన శ్రీ తుళ్లూరు కోటేశ్వరరావు దంపతులు తన సొంత ఖర్చుతో స్వామివారి వైకుంఠ ద్వారం మండపము నాకు విద్యుత్ దీపములతో పూలతో అలంకరించడం జరిగినది. అదేవిధంగా స్వామివారి భక్త కళ్యాణాన్ని నిర్వహించి అన్నదాన కార్యక్రమం జరిపినాము. దర్శించుకున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో శ్రీ కే. జగన్ మోహన్ రావు , ఆలయ ధర్మకర్త శ్రీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి పర్యవేక్షణ చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి భక్త బృందం , జమలాపురం గ్రామం చెందిన భక్త బృందం పాల్గొన్నారు.

## చిన్నారులకు మెరుగైన వైద్య సే వలందించాలి



**కామేపల్లి జనవరి 10(మహా ):** జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు , రాష్ట్ర యూనిసెఫ్ కన్సల్టెంట్ నరసింహ రావు కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని శుక్రవారం సందర్శించడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆశ కార్యకర్తలనర్సులను గృహ సందర్శనము అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు గర్భిణీలకు ప్రాథమికంగా సాధారణ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని వైద్య సిబ్బంది కి సూచించారు కార్యక్రమమునకు వైద్యాధికారి ఎన్ చందన ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది సి హెచ్ ఓ సుధారాణి ,వెంకటేశ్వర్ రావు , సూపర్వైజర్ స్టాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ లొల్లి...!



**నేలకొండపల్లి, జనవరి 10 మహా:** అర్హత లేని వారికి అందించి.. అర్హత ఉన్న వారికి ఇవ్వకుండా... గ్రామ సభ నిర్వహించకుండా డబుల్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఏకపక్షంగా చేశారని ఆరోపిస్తూ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. పురుగు మందు డబ్బాలతో ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనటంతో అధికారులు ఘటనా స్థలం కు సందర్శించి... ఆందోళనకారులతో చర్చించి... ఆందోళన విరమించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆచార్లగూడెం లో పంపిణీ కి సిద్ధంగా ఉన్న 18 డబుల్ ఇళ్లు వద్ద ఉద్రికత్త, పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం డబుల్ ఇళ్ల ను సిద్ధం చేస్తుండుగా గ్రామస్తులు పనులు అడ్డుకున్నారు. ఇళ్ల వద్ద గ్రామస్తులు కొంత మంది నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల వద్దకు అధికారులు రాకుండా ముళ్ల కంచె ను వేసి నిరసన వ్యకం చేశారు. లబ్దిదారులను గ్రామ సభ.నిర్వహించకుండానే కొంత మంది ఏకపక్షంగా ఎంపిక చేశారని ఆందోళన చేపట్టారు. కొంత మంది మహిళలు పురుగు మందు డబ్బాలు పట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. ఎంపిక చేసిన వారిలో అనర్హులు ఉన్నారని... అర్హత కలిగిన వారికి మాత్రమే అందించాలని డిమాండ్ చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

# సబ్ రిజిస్ట్రార్ ఆగడాలు



- సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ పనితీరుపై విమర్శల వెలువ
- మోజెస్ తీరుపై ఆగ్రహ జ్వాలలు
- మ్యారేజ్ సర్టిఫికెట్లపై అన్యాయ వసూళ్లు
- ప్రజలలో ఆందోళన
- సహచర సిబ్బందిపై అదనపు ఒత్తిళ్లు
- డాక్యుమెంట్ రైటర్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు

**సత్తుపల్లి , జనవరి 10, మహా:** సత్తుపల్లి పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రస్తుతం సంచలనాలకు కేంద్రంగా మారింది. సబ్ రిజిస్టర్ మోజెస్ తన విధివిధానాలతో స్థానిక ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారం, ఆయన తన పనితీరులో అనేక అవకత వకలకు పాల్పడుతూ, ప్రభుత్వ నిబంధనలను ఉ ల్లంఘిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. సబ్ రిజిస్ట్రార్ మోజెస్ నియమ నిబంధనలను పక్కన పెట్టి తన స్వంత విధానాలను అనుసరిం చడం వల్ల కార్యాలయ పనితీరు పూర్తిగా అస్త వ్యస్తంగా మారింది. గతంలో ఆడిటర్ గా విధులు నిర్వహించి భూమి రిజిస్ట్రేషన్ పై కనీస అవగాహ న లేకుండా సబ్ రిజిస్టర్ విధులు నిర్వహిస్తున్న మోజెస్ పనితీరు ప్రజల పట్ల ప్రవర్తన, ఉద్యోగులపై ఒత్తిడి వంటి వివిధ అంశాలు కార్యాలయ వాతావరణాన్ని నాశనం చేస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యక్రమాల్లో సామాన్యులకు ఒక విధంగా, పరపతి కలిగిన వ్యక్తులకు మరో విధంగా వ్యవహరించడం ప్రజలలో తీవ్ర వ్యతిరేకతను రేకెత్తిస్తోంది.

### మోజెస్ తీరుపై ఆగ్రహం

డాక్యుమెంట్ రైటర్లు కూడా మోజెస్ తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. చలానా మినహా రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఇతర ఫీజులను అక్రమంగా వసూలు చేయడం, పని సమయా లను ఉల్లంఘించి సిబ్బందిపై అదనపు ఒత్తిడి తేవడం, మహిళా సిబ్బందిని మరింతగా ఇబ్బం దులకు గురిచేయడం వంటి ఆరోపణలు వచ్చాయి.

### రూ. 2500 కట్టాల్సిందే..

మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన 250 రూపాయల చలానాను కాదని, 2500 రూపాయలు తీసుకుంటేనే సర్టిఫికెట్ మంజూరు చేస్తున్నట్లు ఆరోపణ లు ప్రజలలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తు న్నాయి. ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేయడం, పనులను వేగంగా పూర్తి చేయకుండా ఆలస్యం చేయడం వంటి తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

### మోజెస్ తీరుపై అసహనం

30 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్యు మెంట్ రైటర్లు కూడా మోజెస్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. “ఈ విధానం ప్రభుత్వ విధా నాలను పక్కదారి పట్టిస్తున్నది. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయం ఇప్పుడు ప్రయివేట్ వ్యవస్థగా మారింది,” అని వారు వాపోయారు.

### తగిన చర్యలు తీసుకోవాలి

మోజెస్ పనితీరుపై స్వతంత్ర విచారణ చేపట్టాలని, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదంపై ప్రభుత్వం ఎంత త్వరగా స్పందిస్తే, ప్రజా విశ్వాసం అంత త్వరగా పునరుద్ధరించవచ్చుఅని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



డిగ్నిఫైడ్ ఇండిపెండెన్స్ ఫౌండేషన్

# ఘరానా మోసం

**ఖమ్మం సిటి, జనవరి 10, మహా.:** డిగ్నిఫైడ్ ఇండిపెండెన్స్ ఫౌండేషన్ అనే సంస్థ, తమిళనాడు, కేరళ నుండి వచ్చిన నవాబ్ వహీద్ మరియు సురేష్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 5 నెలలుగా ప్రజలను మోసం చేస్తూ, భారీగా నకిలీ గ్రాంట్ పథకాన్ని చేపట్టింది. ఈ సంస్థ మొదటిగా "ఫ్రీ ఎంప్లాయ్ మెంట్" ఇచ్చేందుకు హామీ ఇచ్చి, ప్రతీ పంచాయితీకి ఒక పాలిసీ కోఆర్డినేటర్‌గా నియమించి, ప్రతి నెల రూ.55,000/- గ్రాంట్ ఇవ్వడం, 15 సంవత్సరాల పాటు ఈ గ్రాంట్ ఇచ్చేందుకు అంగీకరించడం, అలాగే అపాయింట్ మెంట్ లెటర్, ఐ.డి. కార్డు, 15 సంవత్సరాల అగ్రిమెంట్, ట్యాబ్ వంటి సదుపాయాలు అందించడంతో ప్రజలను విశ్వసింపజేసింది. సంస్థ వారి మాటలు నమ్మి, 5 నెలల పాటు అనేక మంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. అయితే, ఈ 5 నెలల తరువాత, సంస్థ వారు ఒక్కసారిగా డొనేషన్ ఇవ్వాలని బలవంతం చేశారు. వారికి ఇవ్వబడిన హామీలు మరియు గ్రాంట్స్ ఇప్పటికి వాస్తవంలోకి రాలేదు. డొనేషన్ ఇచ్చిన వారికి మాత్రమే అవసరమైన డాక్యుమెంట్లు ఇచ్చే వాగ్దానం చేయడం, డొనేషన్ ఇవ్వని వారికి మాత్రం అర్హతను ఇవ్వబోమని చెబుతుండడం ద్వారా సంస్థ వారి దోపిడీ పద్ధతులను మరింత స్పష్టంగా చూపింది. ఒక్క తెలంగాణలోనే 17000 మంది బాధితులను చేరుకున్న ఈ మోసం, డొనేషన్ ద్వారా రూ.212,500,000/- వసూలు చేసేలా ఉంది. ఈ క్రమంలో, బాధితులు తమ జీవనోపాధి కోసం డొనేషన్ ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. కానీ, వారు అడిగిన ప్రాధాన్యమైన ప్రశ్నలపై సంస్థ వారు "మీకు నచ్చితే చేయండి, లేకపోతే మానేయండి" అని తీవ్రంగా సమాధానం ఇచ్చారు. దీనితో, బాధితులు తమ హక్కులను రక్షించుకునేందుకు తీవ్రంగా పోరాడుతున్నారు. ఈ సంఘటనలో ప్రధానంగా బాధితులుగా ఉన్న వ్యక్తులు రాంబాబు, వరడెబోయిన వెంకట రాములు, రెడ్డి మల్లారామారావు, ప్రభాకర్ రావు, గోలి అక్షయ్, సాయి, రామ, నిర్మల్, సింగ్, రాబ్, యాకుబ్, మురళి ఇతరులు ఉన్నారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

**కామేపల్లి జనవరి10(మహా ):** గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర రావు కోరారు. శుక్రవారం సహాయక సంఘం మండల మహాసభ కొత్త లింగాలలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభ లో మాట్లాడుతూ నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్న తమకు రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆర్ఎంపీలకు ప్రభుత్వం ట్రైనింగ్ ఇప్పిచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని 429 జీవో ను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యకలాపాల నివేదికను మండల



ప్రధాన కార్యదర్శి మహబూబ్ రెడ్డి ప్రవేశ పెట్టారు. ఈ మహాసభలో ఆ సంఘం జిల్లా మండల నాయకులు అమృత రావు సుందర్ రావు, రాము,రమేష్, కొండల్, బాబురావు, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, ఇమామ్,నాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు





**ముదిగొండ జనవరి 10(మహా న్యూస్ ):** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ముత్తారం,ముదిగొండ చెన్నకేశవ, సీతారామచంద్రస్వామి దేవాలయాల్లో శుక్రవారం ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనంతో దేవాలయాల్లో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు.దేవాలయాల్లో వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ అర్చకులు,అనంతరం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని పురవీధుల్లో ఊరేగింపు చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బోర్రా వాసుదేవా చార్యులు,పూజారులు రొంపిచర్ల చిన్న నరసింహచార్యులు,కిషోర్,సత్యార్థి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆటలు పోటీలు

**ముదిగొండ జనవరి 10(మహా న్యూస్ ):** ప్రజ్వల,నెహ్రు యువజన కేంద్రం ఖమ్మం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆటలు పోటీలు నిర్వహించారు. ఈఆటల పోటీలను తాసిల్దార్ కె సునీతఎల్జిబెత్,ఎంపిడిఓ శ్రీధర్ స్వామి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల



ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్,ఆర్ఐ పి ప్రసన్నకుమార్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ కోసమే కాలువలో మట్టి తవ్వకాలు



**మధిర, జనవరి 10, మహా:** మండల పరిధిలోని సిరిపురం వంగవీడు మధ్యగల ఉపయోగంలో లేని సాగర్ పంట కాలవ లో కాంట్రాక్టర్ల కోసం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టటంతో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రైతుల ఆందోళన మేరకు అక్రమ తవ్వకాల వద్దకు వెళ్లి తవ్వకాలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపయోగంలో లేని సాగర్ పంట కాలవను హైవే రోడ్ల నిర్మాణం కొరకు అక్రమ తవ్వకాలను మొదలుపెట్టి రెండు, మూడు అడుగులు లోతు గల కాలువను పది అడుగుల లోతు, వెడల్పు పెట్టి రైతుల పంట పొలాలు ధ్వంసం అయ్యే విధంగా అటు ఇటు కట్టగా ఉన్న కట్ట మట్టిని కూడా ఎత్తి తోలకాలు చేయడం జరుగుతుందని రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని అధికారులు తక్షణమే స్పందించి రైతులకు ఇబ్బంది కలగకుండా తవ్వకాలను నిలిపివేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, రైతు ప్రభుత్వం అని వట్టి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వంలో, స్వయానా ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో దళిత రైతులకు ఇలా అన్యాయం జరగడం బాధాకరమని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, పార్టీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి నరసింహారావు, చిదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు, వేల్పుల శ్రీనివాస్, రైతులు మోదుగు సంపత్, దర్శి నాగేశ్వరరావు, బొగ్గుల నర్సిరెడ్డి, ఓబుల ఆదినారాయణ రెడ్డి తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు హాజరైనారు.

# సంక్రాతికి ఊరికెళ్తున్నారా జాగ్రత్త



**ముదిగొండ జనవరి 10(మహా న్యూస్ ):** సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి,విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల,కాలనీ,వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ ఓ మురళి అన్నారు. ముదిగొండలో ఆయన శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు.పోలీసుల సలహాలు,సూచనలు తప్పకుండా పాటించి గ్రామాల్లో దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు,వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. లేదంటే మీఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలన్నారు.బీరువా తాళాలను ఇంట్లో తమతో పాటే తీసుకెళ్లాలన్నారు.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు,మీఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం,సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవటం మంచిదన్నారు.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని సీఐ మురళి చెప్పారు.మీవాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో, లాక్ వెయ్యడం ఉపయోగమన్నారు.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్,సెక్యూరిటీ గార్డ్,సర్వెంట్ గా నియమించుకోవాలన్నారు .మీఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని పరిసరాలను లైవ్,ద్వారా ప్రత్యక్షంగా చూసుకోవాలన్నారు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను చూడమని సీఐ ఓ మురళి సూచించారు.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వెయ్యాలన్నారు.ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి శుభ్రం చేయాలని చెప్పాలన్నారు.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానిఇవ్వకుండా చూడాలన్నారు.వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.ఇంట్లో బంగారం ఇతర విలువైన వస్తువులు పోయిన తర్వాత బాధపడటం కంటే ముందస్తుగా జాగ్రత్తగా ఉండటం చాలా మంచిదన్నారు.మీగ్రామ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని సీఐ ఓ మురళి కోరారు.డయల్ 100కు లేదా,పోలీస్ స్టేషన్ నెం, 8712659130 కాల్ చేసి చెప్పాలన్నారు.ప్రజలు పోలీసుల సలహాలు, సూచనలు పాటించి దొంగతనాల నివారణకు కృషి చేయాలన్నారు.

## బిజెపి మండల అధ్యక్షురాలుగా తాళ్లూరి మౌనిక



**బోనకల్, జనవరి 10, మహా:** తెలంగాణలో బీజేపీ సంస్థాగత ఎన్నికలపై తీవ్రమైన దృష్టి పెట్టింది.పార్టీని బలోపేతం చేసేందుకు మండల అధ్యక్షులను ప్రకటించింది.మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరి మౌనిక సురేష్ బిజెపి మండల అధ్యక్షురాలిగా నియమితులైనట్టు జిల్లా అధిష్టానం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మౌనిక మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ బూత్ అధ్యక్షులు,మండల నాయకులు జిల్లా,రాష్ట్ర నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అనడానికి ప్రత్యక్ష ఉదాహరణగా తన నియామకమే ఒక ఎగ్జాంపుల్ అని చెప్పారు,దళిత మహిళనైన తనని కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీకి మండల అధ్యక్షురాలుగా నియమించటం చాలా గర్వకారణంగా ఉందని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దినదనాభివృద్ధి చెందుతుందని అదే విధంగా బోనకల్ మండలంలో గ్రామ గ్రామాన ప్రతి పోలింగ్ బూత్ లో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.తాళ్ళూరి మౌనిక గతంలో మండల అధ్యక్షులుగా పని చేసిన తాళ్లూరి సురేష్ సతీమణి, నూతన మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన మౌనికను బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఘనంగా శాలువతో సత్కరించారు.మండలంలో పార్టీ అభివృద్ధి కృషి చేయాలని తెలిపారు.మౌనికకు పలువురు బిజెపి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంత్రి సంస్కృతి సాంప్రాదాయాలకు ప్రతీక మంత్రి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి



**నేలకొండపల్లి, జనవరి 10 మహా:** సంక్రాంత్రి సంస్కృతి సాంప్రాదాయాలకు ప్రతీక అని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంత్రి సూచన మేరకు, ఆయన వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి 500 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొనటం విశేషం. వారి వద్దకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. ప్రోత్సాహించటంతో వారు సంతోషపడ్డారు. అనంతరం విజేతలకు ఆమే చేతుల మీదుగా బహుమతులు అందించారు. పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రంగుల వల్లులు మన సంస్కృతి కి ప్రతీకలు అన్నారు. ముగ్గుల పోటీకి ఇంత పెద్ద ఎత్తున మహిళలు రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతీ తెలుగు వారు అంగరంగ వైభవంగా నిర్వహించే అతి పెద్ద పండుగా సంక్రాంత్రి అన్నారు. ప్రతీ ఇళ్లు సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. అష్టఐశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య. నాయకులు శాఖమూరిరమేష్, కొడాలి గోవిందరావు, కె.నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజిని, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, కుక్కల హనుమంతరావు, చెరువు స్వర్ణ, భద్రయ్య, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, యడవల్లి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మేకల వెంకటేశ్వర్లు, గుండా బ్రహ్మం, గరిడేపల్లి రామారావు, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, దోసపాటి శేఖర్, కొమ్మినేని విజయాబాబు, కడియాల నరేష్,మామిడి సుభద్ర, బీ.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడుగా సుధాకర్



**నేలకొండపల్లి, జనవరి 10 మహా:** బీజేపీ మండల అధ్యక్షుడు గా మండలం లోని కొత్తకొత్తూరు కు చెందిన పాగర్తి సుధాకర్ ను నియమించారు. ఇటీవల పార్టీ సంస్తాగత ఎన్నికల పక్రియ పూర్తి కావటంతో ఎన్నికల అధికారులు మండల అధ్యక్షుడు గా సుధాకర్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నూతన అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు....మండలం లోని పార్టీని తిరుగులేని శక్తి గా తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బూత్ కమిటీల ప్రకారం కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కొండపల్లి శ్రీధర్రెడ్డి, గల్లా సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ ను పలువురు అభినందించారు.

## అమ్మ జన్మనిస్తే... హెల్మెట్ పునర్జన్మణిస్తుంది

**సత్తుపల్లి, జనవరి10: మహా:** అమ్మ జన్మనిస్తే... హెల్మెట్ పునర్జన్మనిస్తుందని ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ ధరించాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భం పురస్కరించుకొని స్థానిక త్రివేణి పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ వృత్తి నైపుణ్యము గల వారిని మాత్రమే బస్సు డ్రైవర్లుగా నియమించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు.18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను కౌలు రైతులకు కూడ వర్తింపచేయాలి



**నేలకొండపల్లి, జనవరి 10 మహా:** రైతు భరోసా ను కౌలు రైతులకు కూడ వర్తింపచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను స్థానిక తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎటువంటి ఆంక్షలు లేకుండా మ్యానిఫెస్టో లో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీ ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలను విడుదల చేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ను చెల్లించాలని డిమాండ్ చేశారు. పీయం ఫసల్ భీమా యోజన పథకం ను వెంటనే అమలు చేయాలని కోరారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల కన్వీనర్ కళ్యాణపు నాగేశ్వరరావు, ఎలిగేటి నరసింహారావు, ' రాపలి కొండలు. కొండా హర్షవర్ధన్ కందరబోయిన గోపి చందా ప్రవీణ్, గుండెపొంగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులపై ఆశావాహులు ఆశలు



**నేలకొండపల్లి, జనవరి 10 మహా :** కొత్తగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. సుమారు దశాబ్దకాలంగా ఎదురు చూస్తున్న పేదల ఎదురుచూపులు ఫలించనున్నాయి. ఈ నెల 26 నుంచి రేషన్ కార్డులు జారీకి చర్యలు చేపడుతున్నా రు. రేషన్ కార్డుదారులకు త్వరలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించడంతో దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది.

## దేవి రెడ్డి జ్ఞాపకార్ధం.. గ్రామానికి నీటి సరఫరా

**చింతకాని, (మహా):** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం కీర్తిశేషులు దేవరపల్లి దేవి రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవరపల్లి సుధాకర్ రెడ్డి గ్రామ ప్రజల అవసరాలకు ,వివాహాది శుభకార్యాలు, గ్రామపంచాయతీ మొక్కల పరిరక్షణకు ట్యాంకర్లకు ఉచితంగా నీటిని అందించేందుకు బోరు మోటర్ ను ఏర్పాటు చేశారు. ఈ బోరు మోటర్ ను గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం, పంచాయతీ మొక్కల పరిరక్షణకు ట్యాంకర్లకు నీటిని ఉచితంగా అందించడం పట్ల సుధాకర్ రెడ్డి నీ అభినందించారు. గ్రామ ప్రజలందరూ తమ అవసరాలకు ఉచితంగా అందించే నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.